




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 21 జూన్ 2025


## రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తాం. పి .ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

- ధరణిలో వచ్చిన సమస్యలకు భూభారతిలో పరిష్కారం: సంజీవరెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే
- నిజాంపేట మండలం, రామ్ రెడ్డి పేటలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన కలెక్టర్ , ఎమ్మెల్యే
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ
- చౌక ధరల దుకాణం, ఎరువుల దుకాణాలు తనిఖీ
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి







మిగతా 5లో

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం... : జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

- విత్తన ,వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.



మిగతా 8లో

## పెను ప్రమాదం తప్పింది

### సంగారెడ్డి చౌరస్తాలో స్కూల్ బస్సును ఢీకొన్న ట్రక్కు






మిగతా 4లో

## 2938 మంది ఇందిరమ్మ గృహాలకు ప్రొసిడెంట్ అందజేసిన గనుల శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





మిగతా 4లో

## విద్య తో నే సకల రంగాల్లో సమాజం అభివృద్ధి చెందుతుంది

- ప్రభుత్వ పాఠశాలలు
- గుణాత్మక సోపానాలు గా నిలుస్తాయి

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 8లో

# కుర్మ సంఘం అన్ని మండలాల అధ్యక్షుల సమక్షంలో అందరి ఏకాభిప్రాయంతోనే జిల్లా కమిటీని ఎన్నుకోవాలని ఆ సంఘం మాజీ జిల్లా కార్యదర్శి కరికె సత్యనారాయణ



కొండాపూర్ మేజర్ న్యూస్ : శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ఐబిలో కుర్మ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఇటీవలే రహస్యంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ తన రాజకీయ పబ్బం గడుపుకున్నాడే తప్పా.. ఏ రోజు కూడా సంఘం బలోపేతానికి కృషి చేసిందే లేదన్నారు. జిల్లా కమిటీనీ ఎన్నుకునేందుకు ముందుగా అందరి చేత్యనామినేషన్లు స్వీకరించి చివరకు నామినేషన్లు వేసిన వారికి కూడా నూతన కమిటీపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు? రహస్యంగా నియమించిన కమిటీనీ జిల్లా కుర్మ సంఘం నాయకులు ఎవ్వరూ కూడా ఒప్పుకునేది లేదన్నారు. 15 సంవత్సరాలుగా జిల్లాలో ఏక చత్రాదిపత్యం వహిస్తూ ఇతర నాయకులకు అవకాశం ఇవ్వకుండా తిరిగి మళ్ళీ తన బంధు వర్గానికే అధ్యక్షుడి పదవి ఇవ్వడంపై మండి పడ్డారు.జిల్లాలో ఏ ఒక్క కుర్మ గొల్లకు గత 15 సంవత్సరాలుగా ఏమైనా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వచ్చేలా కృషి చేశారా అని ప్రశ్నించారు? ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి కుర్మ ఇంటికి వెళ్ళి గ్రామ, మండల, తాలుకా కమిటీలు వేసిన తరువాతనే జిల్లా కమిటీనీ ఎన్నుకోవాలని సూచించారు. అలా కానీ పక్షంలో ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటి చేసి మెజార్టీ ఎవరికి ఉంటే వారికే జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు మహెందర్ నాయకులు రాంచెందర్, ప్రసాద్, ఓం ప్రకాష్, కిష్టయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం : ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు



కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లకు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నిరుపేదలైన వారికి ఇందిరమ్మ పక్క గృహాలను నిర్మించి ఇస్తామని సంకల్పంతో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గిర్మాపూర్లో ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి కళ నిజమయ్యేలా ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తున్నామని ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆయా దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియం చేసుకొని సొంత గృహాలు నిర్మించుకోవాలని సొంతింటి కల నెరవేర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి. . గిర్మాపూర్ మాజీ సర్పంచ్ జయరాములు. హరిదాస్పూర్ మాజీ సర్పంచ్ నర్సింలు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు

## రైతుల భూ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం భూభారతి చట్టం : తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు శుక్రవారం తో ముగియనున్నాయని ఆర్. డి.ఓ జయ చంద్రా రెడ్డి అన్నారు. తూప్రాన్ డివిజన్ పరిధిలో భూ సమస్యల పై 7000 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో మిస్సింగ్ సర్వే నంబర్ , విస్తీర్ణం సవరణ, పేరు సవరణ, పెండింగ్ మ్యుటేషన్ , ఫౌతి (విరాసత్ ) , డిజిటల్ సంతకం పెండింగ్, సాదాబైనమా, పి ఓ టి, కుటుంబ తగాదాలు వంటి మరియు ఇతర భూ సమస్యలకు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సాదాబైనామా , పి ఓ టి దరఖాస్తులను ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం నూతన భూ భారతి చట్టం,2025 అమలులోకి తీసుకొచ్చింది, అందరి రైతుల భూ సమస్యలు తీర్చడానికే అని , వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి భూ భారతి చట్టం,2025 రూల్స్ ప్రకారం అందరి భూ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రైతుల భూ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం భూ భారతి చట్టం లో అప్పీల్ వ్యవస్థను తీసుకొచ్చిందని , రైతులు ఎవ్వరు భూ సమస్యల పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులో క్రమం తప్పకుండా , ఎలాంటి సమస్యలు లేకుండా , ప్రశాంతాగా నిర్వహించారని, ఇందుకు రైతులు కూడా సహకరించారని, రైతుల సహకారం తోనే సదస్సులు సజావుగా , ప్రశాంతంగా జరిగాయని ఆర్. డీ. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు.

# అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో అడవుల పట్ల అవగాహన కల్పించిన అడవి శాఖసిబ్బంది అడవి శాఖ ఎవరైనా అక్రమంగా అడవిలోకి ప్రవేశించి చెట్లను చెట్ల కొమ్మలను నరకడం అడవి భూమిని చదును చేయడం అడవి భూమిని దున్నటం అడివిలో బావులు బోరు బావులు తవటం అడవిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం అడివిలో దారులు నిర్మించడం అడవిలో అగ్గిపెట్టడం అడివి సరిహద్దులు కందకాలను చెరపటం అడివి ప్రాంతం నుండి ఇసుక మొరం రాళ్లు సేకరించడం వన్యప్రాణులను వేటాడడం అడివిలో వ్యర్థాలను చెత్తను వేయటం చట్ట విరుద్ధం 1967 వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 మరియు అడివి సంరక్షణ చట్టం 1980 ప్రకారం నేరం దీనికి సంబంధించిన నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం చేయటమే కాకుండా వారి అడివిలో ఉపయోగించిన లారీ ట్రాక్టర్ జెసిబి ఆటో బైక్ వంటి వాహనాలను మరియు ఇతర వస్తువులను జప్తు చేసి ప్రభుత్వ ఫారం చేయబడును భారత రాజ్యాంగము ఆర్టికల్ 51 ఏ (జి)ప్రకారం అడవులు నర్సరీలను నందు మరియు వన్యప్రాణులతో సహా పర్యావరణాన్ని రక్షించే బాధ్యత ప్రతి భారతీయ పౌరుని బాధ్యత అడవి శాఖ సిబ్బంది ప్రజలకు ఒక ప్రకరణలలో తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీహరి ఎఫ్ ఎస్ ఓ. గబ్బర్ సింగ్ ఎఫ్ బి ఓ. ధనలక్ష్మి ఎఫ్ బి ఓ. సిబ్బంది శేఖర్ లక్ష్మీనారాయణ సాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ముస్ ఫిరా జన్మదిన వేడుకలు



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : ఘనంగా ముస్ పీరా జన్మదిన వేడుకలు ఘనంగా నర్సాపూర్ పట్టణంలో నిర్వహించారు ముస్ పీరా జన్మదిన సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్జీవోస్ కాలనీ చారిటబుల్ ట్రస్ట్ లోని అనాధ పిల్లలకు పండ్లను అనంతరం బట్టలను పంపిణీ చేశారు పట్టణంలోని పలు వీధులలో ఉన్న అనాధ పిల్లలకు బట్టలను పంపిణీ చేసి పిల్లల ఆధ్వర్యంలో కేకులు కట్ చేయించారు.

# కొల్చారం పోలీసులు మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు : కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా మండల కేంద్రమైన కుల్చారం గ్రామంలో గురువారం రోజున డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్సై మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి జోలికి పోకూడదని పౌరుడు సరైన దారిలో నడవాలని ఎస్ఐ తెలియజేయడం జరిగింది మరియు ఎవరైనా గంజాయి గానీ మత్తు పదార్థాలు గానీ అమ్మితే వెంటనే కొల్చారం పోలీస్ స్టేషన్ గాని కొల్చారం ఎస్సైగాని పోలీస్ స్టేషన్ ఫోన్ చేసి చెప్పగలరని తెలియజేయడం జరిగింది.ఎవరైనా గంజాయి గానీ ఇతర మత్తు పదార్థాలు తీసుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలపడం జరిగింది . స్కూల్ కి వెళ్లి స్టూడెంట్స్ మరియు కాలేజీకి వెళ్లి స్టూడెంట్స్ గంజాయి గాని డ్రగ్స్ గాని ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకూడదని వారి యొక్క వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకూడదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో. ఏ ఎస్ఐ లక్ష్మి, కానిస్టేబుల్ అశోక్ ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 వరకు భూ సమస్యలు పరిష్కరిస్తాం

## మడూర్ భూ భారతి సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి



చిన్నశంకరంపేట మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట వ్యాప్తంగా శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమం ద్వారా వచ్చిన అన్ని రకాల దరఖాస్తుల ను పరిశీలించి ఆగస్టు 15 తేదీ వరకు భూముల సమస్యలను పరిష్కరిస్తామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు శుక్రవారం నాడు ఆయన చిన్న శంకరంపేట మండలం లోని మడూర్ గ్రామంలో తహశీల్దార్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూన్న భూ భారతి రెవెన్యూ సదస్సును సందర్శించి ప్రజలనుండి వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూమి సమస్యల పరిష్కారం కోరుతూ భూ భారతి సదస్సులో పెట్టుకున్న ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేశామని తెలిపారు ఎవరు అపోహ పడవద్దని అన్ని రకాల భూ సమస్యలను వచ్చే ఆగస్టు 15 నాటికి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మడూర్ రెవిన్యూ పరిధి ఎక్కువ ఉన్నందున రేపు కూడా సదస్సు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో తహశీల్దారు మన్నన్ గిర్దావర్ రాజుకుమార్ రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో మురుగు తొలగింపు పనులు : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని మురుగు తొలగింపు పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో ఒక్క అడుగు మార్పు కోసం వందరోజుల కార్యక్రమం చేపట్టారు రెండో వార్డులో కాలువలో పేరుకపోయిన మురుగును జెసిపి సాయంతో తొలగింపులు చేపట్టారు 13వ వార్డులో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన నిర్వహించారు,100 రోజుల ప్రణాళికలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో దూసుకుపోతున్న పనులు తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరూగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కల్పించడం నిర్వహించారు, వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు, 1వ వార్డులో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు చేపట్టారు, 5వ వార్డులో వాటర్ ట్యాంక్ లను శుభ్రం పరిచారు, కూరగాయలం మార్కెట్లో పబ్లిక్ టాయిలెట్స్ పర్యవేక్షించడం, పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట కళాశాల మైదానానికి “విష్ణు సీడ్స్” చేయూత

## - వాకర్స్ కోసం 15 ఎల్ఈడీ లైట్ల బహుకరణ

రామాయంపేట మేజర్ న్యూస్ : స్థానిక రామాయంపేట కళాశాల మైదానంలో వాకింగ్ చేసే వారి సౌకర్యార్థం విష్ణు సీడ్స్ సంస్థ 15 ఎల్ఈడీ లైట్లను బహుకరించింది. తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే వారికి వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, విష్ణు సీడ్స్ తరపున పబ్బ చంద్రం దాతృత్వాన్ని ప్రదర్శించారు. గత కొంత కాలంగా కళాశాల మైదానంలో ఉన్న ఎల్ఈడీ లైట్లు పనిచేయడం లేదు. ఈ విషయాన్ని స్థానికులు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, ఎల్ఈడీ లైట్లు అందుబాటులో లేవని, వాటిని సమకూర్చడానికి కొంత సమయం పడుతుందని అధికారులు తెలియజేశారు. ఈ క్రమంలో, వాకింగ్ చేసే వారి ఇబ్బందుల గురించి విష్ణు సీడ్స్ అధినేత పబ్బ చంద్రం దృష్టికి వెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. సుమారు రూ. 11,000 వ్యయంతో 13 ఎల్ఈడీ లైట్లను బహుకరించారు. ఈ సందర్భంగా పబ్బ చంద్రం మాట్లాడుతూ, తెల్లవారుజామున, రాత్రి వేళల్లో వాకింగ్ చేసే వారికి ఈ లైట్లు సౌకర్యంగా ఉంటాయని తెలిపారు. అలాగే, శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఈ లైట్లు ఉపయోగపడతాయని వివరించారు.

మైదానంలో వెలుతురు ఏర్పాటుకు సహకరించిన పబ్బ చంద్రంకు స్థానిక



క్రీడాకారులు, మార్నింగ్ వాకర్స్, ఈవినింగ్ వాకర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుతో కళాశాల మైదానంలో వాకింగ్ చేసే వారికి మెరుగైన వాతావరణం ఏర్పడనుంది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం రామాయంపేట అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, సభ్యులు నవాత్ నవీన్, మధునాల స్వామి గౌడ్, యాద నాగరాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ వివేకానంద విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో చిత్రీకరించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లోగో



రామాయంపేట మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని అంతర్జాతీయ యోగా దినోత్సవం లోగోను చిత్రీకరించారు. ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో వివేకానంద విద్యాలయంకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు లోగో చుట్టూ లోగో చుట్టూ నిలబడ్డారు. చిత్రీకరణలో పాల్గొన్న అవినాష్, నితిన్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రామ్ కుమార్ అభినందించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించిన కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గడ్డం శ్రావణ్, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల తో సమాచారం తెలుసుకున్న పేదల పెన్నిధి నిరుపేదల ఆపద్బాంధవుడు మెదక్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, దయ హృదయముతో శ్రావణ్ కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన పాతూరి నాగగౌడ్ అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబానికి కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, తన సహచరులతో కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుర్గయ్య, ఎల్లం యాదవ్, గుమ్ములమైసయ్య, మెట్టు బాలయ్య, అక్కపల్లి ఎల్లారెడ్డి, సాకలి శీను, హబీబ్ దొంతరమైన రాములు, మెట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజా

రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఇల్లు మంజూరు అయిన కస్తూరి రజిత భర్త యాదగిరి 6th వార్డు వారు 5వ వార్డు లోని మల్లన్న దేవాలయం వద్ద ఉన్న తమ ప్లాట్ లో భూమి పూజ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్లు దేమ యాదగిరి, సుందర్ సింగ్, 6వ వార్డు అధ్యక్షులు అల్లాడి వెంకటేష్, 5వ వార్డు అధ్యక్షులు రెవెల్లి వినయ్



సాగర్, చింతలు స్వామి, పోచమ్మల గణేష్, ప్రసన్న మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి మేళ



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో అంగన్వాడి మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమా భార్గవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో చేరాలని సూచించారు. మన అంగన్వాడి కేంద్రంలో ఉంటే టీఎల్ఎం డిస్ప్లే చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సూపర్వైజర్లు కవిత, సరళ కుమారి, లక్ష్మీనరసమ్మ ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన మహమ్మద్ బాబా,గెల్లునరేష్,లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సోమవారం గ్రామ కార్యదర్శి యాదవ లక్ష్మి,గ్రామకాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు నిర్మించాలనే కృచనిత్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం శుభసూచకమన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, లింగ స్వామి,రాజగోపాల్,కారోబార్ నాగరాజు,గేల్లు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ను కలిసిన భీహెచ్ఈఎల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు , పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను గురువారం ఆయన నివాసంలో తెలంగాణ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.సురేందర్ మర్యాద పూర్వకంగ కలిసారు. పద్మశ్రీ అవార్డు పొందిన తర్వాత తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవేంధ్ర ప్రసాద్ తో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగ ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# పెను ప్రమాదం తప్పింది
## సంగారెడ్డి చౌరస్తాలో స్కూల్ బస్సును ఢీకొన్న ట్రక్కు

సంగారెడ్డి మేజర్ న్యూస్: పిల్లల ప్రాణాలను ముప్పులోకి నెట్టిన దారుణ ఘటన సంగారెడ్డిలో చోటుచేసుకుంది. పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును వేగంగా వచ్చిన ట్రక్కు వెనకనుండి ఢీకొట్టింది.
అందులో ప్రయాణిస్తున్న 30 మంది విద్యార్థులకు తృటిలో ప్రమాదం తప్పింది. ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

**ఫ్రీ లెఫ్ట్ వద్దే ఘటన**

ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నల్ వుండినప్పటికీ, ఫ్రీ లెఫ్ట్ మార్గం మారణ మార్గంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు నియంత్రణ లేకుండా ఆ మార్గంలో దూసుకె ళ్తుండటం, ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు

**ఘటనా స్థలంలో ఉద్రిక్తత**

ప్రమాదం జరిగిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ శాఖపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. "సిగ్నల్స్ ఉన్నా పాటించని డ్రైవర్లపై చర్యలు తీసుకోవడంలేదని, పిల్లలను పాఠశాలకు పంపడమే గుండె గుబురెక్కించే పని అయిందంటూ" వారు గళమెత్తారు.

**ప్రశ్నలు తలెత్తుతున్నాయి**

ట్రాఫిక్ సిగ్నల్ వున్నా నియంత్రణ లేకపోవడమేనా ఈ ప్రమాదానికి కారణం?
ఫ్రీ లెఫ్ట్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు?
స్కూల్ బస్సుల రూట్లపై ప్రత్యేక భద్రత చర్యలు ఎందుకు లేవు?
ట్రాఫిక్ పోలీసులు అప్రమయంగా దృష్టిసారించడం తో ప్రజల ప్రాణాలకు ముప్పు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.
ఈ ఘటనపై సంగారెడ్డి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి ట్రక్కు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ప్రమాద






సమయంలో డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపాడా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు.
సిగ్నల్ ఉన్నా సేఫ్ కాదు! అధికారుల అలసత్వం మారదంటే.. ఇంకెన్ని ప్రాణాలు పోవాలి అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 2938 మంది ఇందిరమ్మ గృహాలకు ప్రెసిడెంట్ అందజేసిన గనుల శాఖామంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వే పట్టణంలోని బింగి ఎల్లయ్య గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ గాజ్వెల్ శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహల 2 వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు.

**ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కామెంట్స్ :**

ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచారు. పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం



కట్టుకున్నారు.కోవిడ్ సమయంలో వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే సీఎం రిలీఫ్ ఫండ్ రిలీప్ పండు ద్వారా ఇస్తున్నాము. 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చాము. గజ్వేల్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తా. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. మానిఫెస్టోలో లేలున్న 13 వేల కోట్ల తో సన్నబాయ్యం పంపిణీ చేస్తున్నాం. వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడరాదని చౌక ధరల దుకాణాల ద్వారా ఒకే సారి 3 నెలల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతు భరోసా సాయం వారం పది రోజుల్లో రైతులందరికీ ఖాతాలోకి వస్తుంది. సొంతం ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా బీద ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది.5 లక్షలతో 600 ఫీట్ల వరకు మాత్రమే ఇళ్ళు నిర్మించుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అర్హులు అందరికీ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది.
విద్య, వైద్య, ఇండ్లు, ఇరిగేషన్, మౌలిక వసతులు కల్పన తదితర అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఇబ్బంది ఉన్న మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా జిల్లా అభివృద్ధి



చేస్తా..దాదాపు 3000 ఇండ్లు గజ్వే లో సాంక్షన్ చేసాము.600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ కట్టుకోరాదు. 200 ఉచిత విద్యుత్ యూనిట్ల స్కీమ్ కింద రాని వారు అప్లయ్ చేసుకువాలి.500 గ్యాస్ స్కీమ్ రాని అర్హాత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలో సమస్యలుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా.

**జిల్లా కలెక్టర్ కే. హైమవతి కామెంట్స్ :** సొంత ఇంటిని కలిగి ఉండడం ప్రజలందరికీ కల ఆ కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు.ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, గాజ్వెల్ ఆర్డీఓ చంద్రకళ, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, గాజ్వెల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్. కుకునూరుపల్లి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపుల పేరిట దోపిడి

**- సెయింట్ ఆంథోనీస్ పంతం!**
**- మాయచూపులపై తల్లిదండ్రుల మండిపాటు**
**- చట్టాలకూ విరుద్ధంగా విద్యా వ్యాపార తంతు**




సంగారెడ్డి, సదాశివపేట మేజర్ న్యూస్ : విద్యా వ్యవస్థను నమ్మి తమ పిల్లల భవిష్యత్తు కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసే తల్లిదండ్రులను మభ్య పెట్టడంలో సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థలు దిట్టగా మారినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చదువు పేరుతో



వ్యాపారం, నైతిక విలువల పేరిట మాయాచూపులు – ఇదే ఇప్పుడు ఈ సంస్థలపై తల్లిదండ్రులు వేసిన ఘాటు విమర్శ.

**ఒకే పేరుతో అనేక శాఖలు – ఒకే ధోరణి!**

వాస్తవానికి విద్యా అనుమతులు ఒకే పేరుతో పొందినప్పటికీ, శ్రేణుల మారిన వెంటనే పేరును మార్చి మళ్లీ ప్రారంభించడం, పాత తప్పులనుండి తప్పించుకునే దుష్టపథంగా తల్లిదండ్రులు అభివర్ణిస్తున్నారు. సంగారెడ్డి టౌన్, నదాశివపేట, మల్కాపూర్ ప్రాంతాల్లో విద్యానగరంలా విస్తరించిన ఈ విద్యాసంస్థలు "ఎన్.బి.ఆర్ ట్రేడర్స్" పేరిట పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్‌ల అమ్మకాలతో విద్యను శుద్ధ వ్యాపారంగా మార్చాయని వారు మండిపడుతున్నారు.

**మాయే విద్యా నైపుణ్యమా?**

అధిక ఫీజులు, తప్పులా విద్యా పదార్థాల అమ్మకాలు, అవినీతిమయ సంబంధాలు – ఇవే ఇప్పుడు ఈ సంస్థల విద్యా నైపుణ్యంగా మారాయని తల్లిదండ్రుల వేదన. "చట్టాన్ని ఎలా ఎగ్గొట్టాలో, నిబంధనలను ఎలా లాంగించాలో నేర్పే పాఠశాలగా ఇది మారింది" అనే మాటలు మరొక తల్లిదండ్రి నోటి మాట.

**అధికారుల మౌన సమ్మతి?**

విద్యా శాఖ, వాణిజ్య శాఖలదృష్టిలోనూ నిత్యం నిలుస్తున్న ఈ వ్యవహారంపై అధికారులు మాత్రం మౌనంగా వ్యవహరిస్తుండటంపై తల్లిదండ్రుల ఆగ్రహం పెరిగింది. "ఈ మోసాలకు మౌనంగా సహకరిస్తే, అధికారులు కూడా భాగస్వాములే" అంటూ వారు అంటున్నారు.

**"తీర్పు చెప్పాలి కలెక్టర్"**

ఈ నైపుణ్యమా, మాయమా అనే ప్రశ్నకు ముగింపు కావాలని, విద్య అనే పవిత్ర రంగాన్ని వాడుకుంటూ చేసే ఈ వ్యాపార ధోరణిపై జిల్లా కలెక్టర్ హస్తక్షేపం చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖలు వెంటనే స్పందించకుంటే ఉద్యమం తప్పదంటూ హెచ్చరిస్తున్నారు.

# జన్మదిన వేడుకల్లోఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద సోమ నర్సింలు బి ఆర్ ఎస్ పార్టీ మండల్ ప్రచార కార్యదర్శి జన్మదిన సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేశాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం మండల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు సంతోష్ రావు డి సి బి చైర్మన్ అరిగే రమేష్ మాజీ జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి రవితేజ రెడ్డి రవీందర్ బి ఆర్ఎస్ నాయకులు పాల్గొని సన్మానం చేయడం జరిగింది.

# రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తు

## నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తాం. పి .ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

✦ ధరణిలో వచ్చిన సమస్యలకు భూభారతిలో పరిష్కారం: సంజీవరెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే ✦ నిజాంపేట మండలం, రామ్ రెడ్డి పేటలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన కలెక్టర్ , ఎమ్మెల్యే ✦ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ ✦ చౌక ధరల దుకాణం, ఎరువుల దుకాణాలు తనిఖీ ✦ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

సంగారెడ్డి మేడ్ న్యూస్ ప్రతినిధి : రెవెన్యూ సర్వీసులు వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం నిజాంపేట మండలం రామ్ రెడ్డి పేట గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గత ప్రభుత్వం, రైతులు సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములను ఇతర భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతులు బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ సహాయం అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్లన రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ,గతంలో మాదిరి ఎక్కడో కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇక ఉండదన్నారు. ఎవరైనా వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా సర్వే జరిపి నిర్ణీత మ్యాప్ లో హద్దులు పేర్కొంటారని ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అటవీ రెవెన్యూ వివాదంలో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో రోడ్డు సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారత్ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్కు రావాల్సి వచ్చేదని, భూభారతి చట్టంతో 90% ఆర్డీవో, తాసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలు ఉంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తు రెవెన్యూ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేస్తారని ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను నిర్ణయిత వ్యవధిలో ఆర్డీవోలు, తాసిల్దారులు వారి స్థాయిలోనే దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు.

అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదే అని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములు బౌండరీ ఏర్పాటు చేసి కాపాడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వే జరిపించి వివాదాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. నిజాంపేట మండలం నుండి రామ్ రెడ్డి పేట గ్రామంలో ఉన్న రేషన్ షాపును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారుఈ సందర్భంగా మూడు నెలలకు సరిపడా చేయాల్సిన రేషన్ బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు బియ్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి సరఫరా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. రేషన్ సరఫరాలో, ఈ-పాస్ ఆధారిత విధానాన్ని పరిశీలించి ,లబ్ధిదారుల వివరాలు యంత్రాల్లో సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశంపై అధికారులను ప్రశ్నించారు. సరఫరా ప్రక్రియ పారదర్శంగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు .





ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణం ప్రారంభానికి వెనుక ముందు అవుతున్న వారికి మహిళా సమైక్య ద్వారా వారి గ్రూపు నుండి లక్ష రూపాయల రుణం అందించడం జరుగుతుందన్నారుబేస్మెంట్ నిర్మాణం పూర్తయిన వారం రోజుల్లో మొదటి బిల్లు వస్తుందన్నారు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ చేసిన తర్వాత లబ్ధిదారులతో ఇంటి నిర్మాణ ఖర్చులు ఇంటి నిర్మాణ సామాగ్రి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిర మహిళ నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో 275 ఇందిరమ్మండ్లు మంజూరు కాగా 110 నిర్మాణం పనులు ప్రారంభమైనట్టు అధికారులు కలెక్టర్కు తెలిపారు. అనంతరం నిజాంపేట మండల కేంద్రంలోని దుర్గ భవాని పెటిలైజర్స్ షాపును ఆకస్మిక తనిఖీ చేశారు విత్తనాలు ఎరువులు సరఫరా నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించారు రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు అందుబాటులో ఉండేలా చూడాలని నిల్వలు తరచూ తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. రైతుల హక్కులు కాపాడడంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం గా పేర్కొన్నారు. ఈ తనిఖీలలో స్టాప్ వివరాలు నిలువలను పరిశీలించారు. రైతులకు సరఫరా చేయబడి విత్తనాలు ఎరువులు పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని ప్రతి లావాదేవీ ఈపాస్ యంత్రాల ద్వారా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిజాంపేట మండల కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ , నారాయణఖేడ్ స్థానిక శాసనసభ్యులు సంజీవరెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఆకుపచ్చ పర్యావరణం సాధన లక్ష్యంగా చేపడుతున్న హరితహార కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కష్టపడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు తమ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించి కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక చక్రవర్తి నిజాంపేట తాసిల్దార్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి రెవెన్యూ సదస్సు : తాసిల్దార్ శ్రీనివాస్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : పెండింగులో ఉన్న భూ సమస్య లు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి తాసిల్దార్ శ్రీనివాస్ పెండింగ్ భూములకు సంబంధించిన దరఖాస్తులను తీసుకున్నారు. వీలైన సమస్యలను భూభారతిలో పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరామిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కిషన్, శివకుమార్, సత్యనారాయణ ముకుందం రెడ్డి తదితరులు ఉన్నారు, అదేవిధంగా నర్సాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ మద్దూర్ మాజీ సర్పంచ్ శివకుమార్, రైతులు జగపతి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# కిష్టాపూర్ గ్రామంలో ఇసుక డంపు సీజ్

**- ఈనెల 23 సోమవారం ఉదయం 11 గంటలకు వేలంపాట**

**: ఎస్సై శివానందం, ఆర్ ఐ ప్రేమ్ కుమార్**



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఎస్సై శివానందం ఆర్ ఐ ప్రేమ్ కుమార్, ఆకస్మిక తనిఖీ నిర్వహించగా గ్రామ శివారులో అక్రమముగా ఇసుక తవ్వకాలను గుర్తించారు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇసుక డంపును సీజ్ చేసినట్లు ఆర్ ఐ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు , అక్రమముగా ఇసుకను తయారు చేయడానికి ఉపయోగిస్తున్నటువంటి ఇసుక ఫిల్టర్ లను, విద్యుత్ తీగలను మరియు పంపు మోటార్లను తొలగించినట్లు తెలిపారు , కిష్టాపూర్ శివారులో ఇసుక కుప్పలను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు, ఈనెల23-06- 2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు నిల్వ చేసిన ఇసుక స్థలంలో వేలంపాట నిర్వహించుటకు స్థానిక తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి , అనుమతి తీసుకొని వేలంపాటలో పాల్గొనేవారు తేదీ. 21.06.2025 న సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా కలెక్టర్,మెదక్ గారి పేర రూపాయలు. 5000/- డిమాండ్ డ్రాఫ్టను తహశీల్దార్ కార్యాలయము, తూప్రాన్ నందు సమర్పించిన వారికి మాత్రమే వేలం పాటలో పాల్గొనుటకు అవకాశము కలదు. కావున ఆసక్తి కలవారు వేలం పాటలో పాల్గొనాలని ఆర్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో

## హరితహారం మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య





నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ రాంరెడ్డిపేట గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఎమ్మెల్యే సంజీవరెడ్డి సందర్శించి అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించారు అలాగే ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో



హరితహారం మొక్కలను నాటిన జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హరితహారం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగజ్యోతి ఎంపీడీవో సంగ్రామ్ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలలో... వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- నియోజకవర్గానికి 2938ఇందిరమ్మ ఇండ్లకు ప్రోసిడింగ్లు మంజూరీ చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**
**- సన్న బియ్యం అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కింది : ఏం సి వైస్ చైర్మన్ , సర్దార్ ఖాన్**





గజ్వేల్ మేజర్ న్యూస్ : ప్రజాహితం కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి కోరిక మేరకు గజ్వేల్ నియోజకవర్గానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి 2938 ఇండ్ల మంజూరు పత్రాలు అందించి ఆరు నెలల్లో పూర్తి చేసుకొని పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేయాలని కోరారు. ముఖ్యంగా పేదల అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదకు రేషన్ కార్డు అందజేస్తుండగా, రూ 500 బోనస్తో సన్న బియ్యం పంపిణీ చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హామీలు ఇవ్వడం తప్ప పేదలను ఆదుకున్న పాపాన పోలేదని, కనీసం నిర్మించిన ఇండ్లను సైతం కేటాయించలేని దుస్థితి నెలకొన్నట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణ నిమిత్తం రూ 5 లక్షలు మంజూరీ చేస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకోగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం అమలుతో కూడు, గూడు, గుడ్డ, వెట్టి చాకిరి విముక్తి, బ్యాంకుల జాతీయకరణ తదితర పథకాల అమలుతో పేదల సంక్షేమానికి కట్టుబడగా, ఆమె ఇచ్చిన స్పూర్తితో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి చేతులు దులుపు కోగా, ఆర్థికంగా భారం పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసి నిరుద్యోగుల కండ్లల్లో సంతోషం చూస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రూ 2 లక్షల పంట రుణమాఫీ వంటి సాహసోపేత నిర్ణయం తీసుకోవడం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని వివరించారు.

# నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు తో ఎంతో ఆసరా హుల్గేరా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు





రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలో సింగీతం హల్గేరా సిరూర్ గ్రామాలలో శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి టెంకాయ కొట్టి ఇల్లు నిర్మాణానికి ముగ్గు వేయడం జరిగిందది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని వారు సూచించారు హుల్గేరా గ్రామానికి 10 ఇందిరమ్మ ఇండ్ల మంజూరైనట్టు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు , యూత్ మాజీ అధ్యక్షులు ప్రభాకర్, మండల సర్పంచు ల ఫోరం మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహాకాళి, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బాసిత్ పటేల్, హుల్గేరా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్, నాయకులు రఫిక్, రవికుమార్ పటేల్, మాజీ సర్పంచ్ సిద్దన్న ,హన్మ గౌడ్, శ్రీనివాస్ పటేల్ , వీరేశం , ఖదీర్, సంజీవులు,మరియు అదికారులు పలువురు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ధర్నా



సంగారెడ్డి మేజర్ న్యూస్: రైతులకు న్యాయం చేయాలని, రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు (శుక్రవారం) ఉదయం 9:30 గంటలకు భారీ ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు ఉదయం 10:00 గంటల నుంచి 11:00 గంటల మధ్యలో పాల్గొంటారు. ధర్నాలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ , ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మి రెడ్డి, మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు. “రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఈ ఆందోళన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు సమూహంగా పాల్గొని విజయవంతం చేయాలి” అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# సంగారెడ్డికి 298 ఇందిరమ్మ ఇల్లు మంజూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 298 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి వెల్లడించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 19వ వార్డులో ఈ ఇళ్ల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, వచ్చే దసరాకి లబ్ధిదారులకు ఇళ్లను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం,” అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి పీసీసీ జనరల్ సెక్రెటరీ తో పాజి అనంత కిషన్
కాంగ్రెస్ పార్టీ నాయకులు కూ నా సంతోష్ కిరణ్ గౌడ్ మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు న్యాయమైన నివాసం లభించనున్నదని స్థానిక నాయకులు అభిప్రాయ పడ్డారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ పొమ్య నాయక్ తండకు చెందిన కేతావత్ రమేష్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే కంగ్టి మండలం బాన్సువాడ గ్రామానికి చెందిన నాగమణి ఆస్పత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 25,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు శుక్రవారం అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ యాదయ్య, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారితోపాటు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, వెంకట్ నాయక్, రామ్ సింగ్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల కోసమే రైతు భరోసా

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్: ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి రైతులకు 2024 సంబంధించిన రబీ మరియు ఖరీఫ్ పంటల రైతుబంధు డబ్బులు రైతుల అకౌంట్లో వేయకుండా ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని చెప్పి ఈ పంటకు సంబంధించిన రైతుబంధు డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేస్తున్నారని అంతేకాకుండా మిగిలిన రెండు పంటల డబ్బులను కూడా రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని విలేకరుల సమావేశంలో గురువారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి తగిన బుద్ధి చెప్తారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సల్మాన్, రాజు నాయకులు వెంకట్,కిషన్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని వారికి కాదు ఉన్నవారికే ఇళ్లు!

## - అర్హులకు దక్కని ఇందిరమ్మ ఇళ్లు

## -బి ఆర్ఎస్ నేత మున్నూరు విష్ణు ఆవేదన



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఇల్లు లేని వారికి ఇళ్లు అందించాలని రూపొందించిన "ఇందిరమ్మ ఇళ్ల పథకం" ఇప్పుడు ఎవరికి చేరిందన్నదే పెద్ద ప్రశ్నగా మారింది. సంగారెడ్డి పట్టణంలోని మూడో వార్డుకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నేత, తాజా మాజీ కౌన్సిలర్ మున్నూరు విష్ణు ప్రభుత్వంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మూడో వార్డులో మొత్తం 380 మంది పేద ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అయితే వీరిలో నిజంగా ఇల్లు లేని 120 మంది అర్హులే అని స్పష్టంగా గుర్తించినా, కేవలం నలుగురికే మాత్రమే ఇళ్ల పత్రాలు అందించారని ఆయన మండిపడ్డారు. "ఇల్లు లేని వాడికి ఇల్లు రావాలనే నిబంధనను తుంగలో తొక్కారు. అర్హులైన వారికి పక్కనబెట్టి, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి పత్రాలు ఇవ్వడం దారుణం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసలు మొహాన్ని ప్రజలకు చూపిస్తోంది," అని ఆయన ఆరోపించారు.పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి, పార్టీ అనుకూలులకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డ ఆయన, దీనిపై తక్షణమే సమీక్షించి, అన్యాయంగా వెలుతండిన అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# నర్సరీను పరిశీలించిన డీపీఓ

కంది మేజర్ న్యూస్ : కంది మండలం మామిడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం ఎలా సాగుతోంది అనే అంశంపై అక్కడి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వచ్చే హరితహారం కార్యక్రమానికి అవసరమైన మొక్కలు సమయానికి సిద్ధం చేయాలని సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి మొక్కను సజీవంగా భావించి పెంచాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిద్దయ్య స్వామి, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ ర్యాంకింగ్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు ప్రాధాన్యత



కంది మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది: ఐఐటీ హైదరాబాద్ తన అంకితభావంతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది. తాజాగా విడుదలైన 2026 క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్లో ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థ 664వ స్థానంను ఆక్రమించింది. గత సంవత్సరం 681%-%690 స్థాయిలో ఉన్న ఐఐటీ హైద్రాబాద్ ఈసారి తన ర్యాంకును మెరుగుపరుచుకుని ప్రపంచ వేదికపై తన ప్రతిభను చాటుకుంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ బీ.ఎస్. మూర్తి మాట్లాడుతూ, "చక్కటి ఫ్యాకల్టీ, సమగ్ర విద్యాబోధన, పరిశోధనలో గణనీయమైన పురోగతి కారణంగా ఈ ఘనత దక్కింది. గ్లోబల్ ఇన్స్టిట్యూట్‌లలో టాప్ 10 శాతంలో స్థానం దక్కించుకోవడం గర్వకారణం," అని ఆనందం వ్యక్తం చేశారు.

అలాగే, "రాబోయే రోజుల్లో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల సహకారంతో మరింత అభివృద్ధి సాధించి, అంతర్జాతీయంగా మరిన్ని ర్యాంకుల్ని సాధించేలా కృషి చేస్తాం" అని అన్నారు.

# గాజులగూడెం లో యోగా తరగతులు



పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని గాజుల గూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిత్యం యోగా తరగతులు నిర్వహిస్తున్నారు.

జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిసిరి యోగ ప్రాధాన్యతను తెలియజేశారు విద్యార్థుల మానసిక బీశారీరక ఆరోగ్యాన్ని కి యోగా తరగతులు పాఠశాలలో తప్పనిసరి అని అందుకే ప్రతిరోజు పాఠశాలలో యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు. యోగా వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు దూరమవుతాయని బీ విద్యార్థుల నాడీ వ్యవస్థ ప్రేరేపితమవుతుందని బీ ప్రకృతి శక్తితో ప్రాణశక్తి మమేకమై జీవరాశి పట్ల ప్రేమ బీ మానవత్వంబీ ఆధ్యాత్మికత అలబడుతుందని బీ కోపం ద్వేషం ఈర్ష్య వంటి మానసిక అనారోగ్యాలు విద్యార్థుల నుంచి దూరమవుతాయని బీ విద్యార్థులకు ఒత్తిడి తగ్గి చదువు మీద శ్రద్ధ పెరుగుతుందని బీ కొన్ని ప్రత్యేకమైన యోగ ఆసనాల వల్ల విద్యార్థులకు ఏకాగ్రత పెరుగుతుందని దానివల్ల చదువు పట్ల ఆసక్తి పెరిగి విద్యార్థులు ప్రయోజకులు అవుతారని తెలిపారు. ప్రతిరోజు పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ బీరవీందర్ రెడ్డిబీ సాయిలు చారి యోగా తరగతుల నిర్వహిస్తూ విద్యార్థులకు యోగవిద్య పట్ల ఆసక్తిని పెంచుతున్నారని గాజుల గూడెం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

## - డీఎస్పీ నరేందర్ గౌడ్



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. డీఎస్పీ కార్యాలయం లో సైబర్ నేరాల పై అవేర్నెస్ పోస్టర్ ను ఆవిశ్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని. సైబర్ మోసగాళ్ళ బారిన పడి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రంగా కృష్ణ ఎస్సై శివానందం తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## సొసైటీ డైరెక్టర్ జాకీర్



కొండాపూర్ మేజర్ న్యూస్ : రైతులందరికీ రైతు భరోసానిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని రైతులందరికీ రైతు భరోసానిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని సొసైటీ డైరెక్టర్ జాకీర్ అన్నారు.గురువారం కొండాపూర్ మండలంలోని ఆనంత సాగర్ లో మారెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ జాకీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజు చేయడమే ద్యేయమన్నారు. రైతుల ఎకరాల భూములకు సంబంధం లేకుండా ప్రతి రైతుకు రైతు భరోసానిధులను జమ చేస్తున్న ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. కొండాపూర్ మండలంలోని ప్రతి రైతులకు బ్యాంకు ఖాతాలో రైతు భరోసానిధులను జమ చేసి సాగుకు అండగా నిలిచిన ప్రభుత్వానికి ధన్యవాదాలని జాకీర్ చెప్పారు.

## అంత్యక్రియలకు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

## ఆర్థిక సహాయం





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ హనుమాన్ టెంపుల్ సమీపంలో నివసిస్తున్న రాం బర్సాత్ సింగ్ (56) బీహార్ నుంచి వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు. పదేళ్ల క్రితం ఓ పరిశ్రమలో పని చేస్తూ కాలు పోగొట్టుకున్నాడు. కేవలం పెన్షన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రామ్ బర్సాత్ సింగ్ మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పేద కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

◆ విత్తన ,వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి.
◆ విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
◆ పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.



నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమని ప్రావీణ్య జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున జిల్లాలోని రైతులు తమకు కావలసిన ఎరువులు విత్తనాలను విత్తన వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు సర్టిఫైడ్, ట్రూత్ ఫుల్ లేబుల్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ప్యాకింగ్ పై , ప్యాకింగ్ తేది, గడువు మూసే తేదీ ,పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాల గరిష్ట ధర జిల్లాలో రూ . 901 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతకంటే ఎక్కువ డబ్బులు చెల్లించొద్దని అన్నారు. పెసర ,మినుము, కంది, సోయాబీన్, వరి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్యాకెట్ పై ముద్దరించిన గరిష్ట ధరకు మించి చెల్లించరాదన్నారు. బట్ట సంచులతో గాని ,విడిగా విత్తనాలను గాని గ్రామాలలో పర్యటించే దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు.

ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు విక్రయిస్తామంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు. లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను తీసుకొని జాగ్రత్తపరచాలన్నారు. విత్తన రసీదులను విత్తన సంచులను సంచులపై ఉన్న ట్రూత్ ఫుల్ లేబుల్ సర్టిఫైడ్ లేబుల్ లను పంట ముగిసే వరకు రైతులు జాగ్రత్తపరచాలని సూచించారు. విత్తనాలు ఎరుగుల కొనుగోలులో రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ,వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# 3,12,879 మంది రైతుల ఖాతాలలో రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ : జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 వ ,తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 116.32. కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు17 వతేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 74894 మంది రైతుల ఖాతాలలో రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారులి ఐదు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 312879 మంది రైతుల ఖాతాలలో లిరూ.298.43లి కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు .

# విద్య తో నే సకల రంగాల్లో సమాజం అభివృద్ధి చెందుతుంది

## ప్రభుత్వ పాఠశాలలు -గుణాత్మక సోపానాలు గా నిలుస్తాయి : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : సమాజంలో సకల రంగాలు అభివృద్ధి చెందాలంటే సంపూర్ణ విద్యా విధానం తో నే సాధ్యం అవుతుంది అని విద్యార్థులు వజ్ర సంకల్పం తో ఇష్టపడి బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు ఆయన చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ గ్రామంలో ని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ను అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు అందించారా అంటూ విద్యార్థులను ఆరా తీశారు పాఠశాలలో ని తరగతి గదులు ను పరిశీలించారు పాఠశాలలో ఉన్న పలు సమస్యలను ఉ పాద్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లోని సమస్యలను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో నే జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ



పాఠశాలలకు సరిపడే పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు దుస్తులను అందించామన్నారు ప్రభుత్వం అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు ప్రైవేట్ పాఠశాల ల కంటే ప్రభుత్వ పాఠశాల లో నే మెరుగైన నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టామని ప్రతి ఒక్క పౌరుడు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

# గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయడమే

## ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని గంగాపూర్ ర్యకల్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేరుతో మోసం చేసింది అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్య చేతకాని మాజీ ఎమ్మెల్యే వారి సొంత గ్రామంలోనే ఎంతో మంది నీరు పేదలు ఉన్న వారికి ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేదు ఏ రోజు కూడా వారిని ఆదుకున్న పాపాన పోలేదు కానీ నేను మాత్రం ఈ గ్రామానికి అధిక మొత్తం లో ఇండ్లను ఇచ్చి పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుల అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు అనంతరం గంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల మధ్యాహ్న భోజనం ఎలా ఉందని పిల్లలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ర్యకల్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్నీ తనిఖీ చేసి అంగన్వాడి రెంటల్ బిల్డింగ్ ఉందని అంగన్వాడి టీచర్ అడగనే తప్పకుండా బిల్డింగ్ నీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎంపీడీవో హౌసింగ్ ఏఈ గంగాపూర్ గ్రామం మరియు ర్యకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామాల పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అరకొర అనుమతులు.. అక్రమ నిర్మాణాలు

## - పట్టించుకోని పంచాయతీ అధికారులు

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిదిలోని మల్కాపూర్, మన్‌సాన్‌పల్లి,మునిదేవునిపల్లి, మాందాపూర్ మాచేపల్లి, హరిదాస్‌పూర్, తేర్పోల్, గంగారం రెవెన్యూ గ్రామాల పరిదిలో సుమారు 2 వేల ఎకరాల్లో వెంచర్‌లు ఏర్పాటు చేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ప్రారంభ సమయంలో పూర్తి పర్మిషన్ లేకున్నా. గ్రామ పంచాయతీకి 10 శాతం భూమి ఏర్పాటు చేయకుండానే ప్లాట్లను విక్రయిస్తున్నారు. కొండాపూర్ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఏ వెంచర్‌కు కూడా గేటెడ్ పర్మిషన్ లేకున్నా. ప్రహారీ వేసి గేట్లు వేసి యదేచ్చగా నిర్మాణాలు కొనసాగస్తున్నారు. దీనికి తోడు సుమారుగా ప్రతి వెంచర్‌లోనూ నాలాలు, నక్షబాటలు కబ్జాలకు గురౌతున్నప్పటికీ పంచాయతీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహారిస్తున్నారు. వెంచర్‌లు ఏర్పాటు లో గ్రామ పంచాయతీ అధికారులు మాముళ్ళ మత్తులో ఉన్నరనే విమర్శలు వెలువత్తుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పర్మిషన్ లేని వెంచర్‌లపై చర్యలు తీసుకోవడంతో పాటు కబ్జాలకు గురౌతున్న నాలాలను, నక్షబాటలను, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.